జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 6 జూన్ 2026 పేజీలు : 16




# గంజాయి మత్తు నుంచి యువతను కాపాడుదాం

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి... లేకపోతే జైలుకే

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన సీపీ



# జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలి




కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం పెండింగ్ అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి

కోల్ ఇండియా అపెక్స్ జేసీసీ సమావేశంలో బీఎంఎస్ డిమాండ్



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ, దివ్యాంగులు తమ సొంత కాళ్ల మీద నిలబడేలా ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. దివ్యాంగుల కొరకు రాష్ట్రంలో ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిందన్నారు. 11 వేల దివ్యాంగ పొదుపు సంఘాల్లో దాదాపు 80 వేల మంది దివ్యాంగులు లబ్ధిపొందుతుందన్నారు. దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ విషయంలో ఉన్న కఠిన నిబంధనలు సవరించామని, దీని ద్వారా ఎక్కువ మంది దివ్యాంగులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు దివ్యాంగుల ఆరోగ్యం మెరుగు కోసం బాల భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, దివ్యాంగుల ఉన్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు.

# ఆదివాసీ గ్రామాల పైన ఫారెస్ట్ అధికారుల ఆంక్షలు అభివృద్ధిని అడ్డుకోవడమే

## నిరవదిక దీక్షలో గ్రామస్తులతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్(పెంబి ) జూన్ 5( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజక వర్గం లోనిపెంబి మండలం ఆదివాసీ గ్రామాల ప్రజలు అటవీ శాఖ కార్యాలయం ముందు చేస్తున్న నిరవదిక సమ్మె లో వారి సమస్యలు తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంబి మండల ఆదివాసీ గ్రామల పైన అటవీ అధికారుల ఆంక్షలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడమే అని,గ్రామస్తులు చేస్తున్న ధర్నా కితమ మద్దతు ఉంటుంది మన హక్కుల కోసం కోట్లాడితేనే,సమస్యకు పరిష్కారం దొరుకుతుంది అన్నారు.కేంద్ర ప్రభుత్వంకి సంబంధించిన అటవీ శాఖ,రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటుంది అన్నారు. అటవీ శాఖ ఆంక్షలతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులతో సమస్య పరిష్కారానికి చేస్తున్న పోరాటంలో నేను కూడా అటవీ అధికారుల పైన పోరాటానికి సిద్ధం అన్నారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుంది,ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదన్నారు ,గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు చేయని ఎన్నో పనులు ప్రజా ప్రభుత్వం పూర్తి చేస్తుంది అని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్లి సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి మండల పార్టీ అధ్యక్షులు గుడిసె నరసయ్య నాయకులు స్వప్నిల్ రెడ్డి పుప్పాల శంకర్ ఆదివాసి నాయకులు మండల వాసులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

## రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 5 ,( ప్రజాజ్యోతి )**దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శు క్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ, దివ్యాంగులు తమ సొంత కాళ్ల మీద నిలబడేలా ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. దివ్యాంగుల కొరకు రాష్ట్రంలో ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిందన్నారు. 11 వేల దివ్యాంగ పొదుపు సంఘాల్లో దాదాపు 80 వేల మంది దివ్యాంగులు లబ్ధిపొందుతుందన్నారు. దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ విషయంలో ఉన్న కఠిన నిబంధనలు సవరించామని, దీని ద్వారా ఎక్కువ మంది దివ్యాంగులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు దివ్యాంగుల ఆరోగ్యం మెరుగు కోసం బాల భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, దివ్యాంగుల ఉన్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశాలు ఉపయోగించుకొని, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. దివ్యాంగుల కొరకు స్కూటీలు, అడ్వాన్స్ చక్రాల కుర్చీలు, ల్యాప్ టాప్ లు, స్మార్ట్ ఫోన్లు, వినికిడి యంత్రాలు, తదితర పరికరాలు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని అన్నారు. వీటి ద్వారా దివ్యాంగులకు ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.అర్హులైన పలువురు దివ్యాంగులకు కార్పొరేషన్ చైర్మన్, కలెక్టర్ లు ల్యాప్ టాప్ లు, స్మార్ట్ ఫోన్ లు, అడ్వాన్స్ చక్రాల కుర్చీలు అందించారు. అనంతరం కలెక్టర్ ప్రాంగణంలో కార్పొరేషన్ చైర్మన్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లు కలిసి 38 మంది దివ్యాంగ లబ్ధిదారులకు ప్రత్యేక స్కూటీలు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ అధికారి వినూత్న, ఇతర అధికారులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

### తర్లపాడు లో బడిబాట కార్యక్రమం



**ఖానాపూర్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించే క్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా ఖానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామంలో సర్పంచ్ పోలంపల్లి సచిన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట జరిగింది ఈ సందర్భంగా గ్రామాల్లోని పలు వాడల్లో తిరుగుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సార్ల నరసయ్య ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### జాతీయ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా ఎస్సీ వింగ్ అధ్యక్షులుగా పాల్ కరుణాకర్

**దళిత క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తా... పాల్ కరుణాకర్ వెల్లడి**



**ఖానాపూర్ జూన్ 5 (ప్రజాజ్యోతి)**జాతీయ క్రిస్టియన్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా ఎస్సీ వింగ్ అధ్యక్షులుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం కడం మండలానికి చెందిన పాల్ కరుణాకర్ నియమితులైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కడంలో శుక్రవారం స్థానిక అడ్వకేట్ పసువుల రాజలింగం ,బీఎస్పి జిల్లా కార్యదర్శి మల్లేపల్లి గంగయ్య జోసెఫ్, ఏఎస్ఐ మణిరం, కానిస్టేబుల్ నర్సింహులు, డేవిడ్, తదితరులు ఆయనను శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన దళిత క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తానని పాల్ కరుణాకర్ అన్నారు.

### అడవులను నరకవద్దు.. మొక్కలను నాటండి!



**నేరడిగొండ, జూన్ 05 (ప్రజాజ్యోతి):**మండలంలోని గోందుగుడా గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ జాదవ్ ఇందల్ మరియు బీసీఐ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ పనులతో పాటు అడవులను కాపాడటాన్ని ఒక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత తగ్గాలంటే అడవుల నరికివేతను ఆపాలని, ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఒక మొక్కనైనా నాటాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కకూ క్రమం తప్పకుండా నీరు పోసి, వాటిని ప్రాణప్రదంగా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిడం మల్లేష్, ఉప సర్పంచ్ పవార్ విజయ్, వార్డు సభ్యులు సిడం సంతోష్, ఐ ఎన్ టి ఎల్ 32 ఫీల్డ్ స్టాఫ్, మల్టీ పర్పస్ వర్కర్లు, గ్రామ రైతులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వకుంటే ఊరుకునేదే లేదు.



జన్నారం,జూన్5(ప్రజాజ్యోతి)రెండవ విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వకుంటే ఊరుకునేదే లేదని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తౌటు సంజీవ్ అన్నారు.శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన కొందరికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు కాగా, కొందరు అధికారులు,రాజకీయ నాయకులు వాటిని వేరే వాళ్లకు అమ్ముకున్నారని ఆరోపించారు. ఈసారి కూడా అలా చేస్తే ఊరుకునేది లేదని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసనకు దిగుతామని హెచ్చరించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత**




మంచిర్యాల, 5,జూన్ (ప్రజాజ్యోతి):పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శు క్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె బ్యానర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల పరిధిలో వర్షాకాలం ప్రారంభమైన వెంటనే మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పరిశు భ్రమైన పర్యావరణం, పచ్చదనం ద్వారా ప్రకృతిని కాపాడుకుంటూ భావితరాలకు ఆరోగ్యకర మైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవడం, అవసరం లేని వాహన ప్రయాణాలను నివారించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించ వచ్చని తెలిపారు. సమీప ప్రాంతాలకు నడక ద్వారా వెళ్లడం ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు చేస్తుందన్నారు. అలాగే జంక్ ఫుడ్, ప్యాకెట్ ఫుడ్, మైదా పదార్థాలు, శీతల పానీయాల వినియోగాన్ని తగ్గించు కోవాలని సూచించారు. “ఈ భూమి మన ఆస్తి కాదు, మన పిల్లల నుంచి తీసుకున్న అప్పు” అని అన్నారు, ఒక మొక్క నాటడం ద్వారా రాబోయే తరాలకు ఊపిరిని అందించినట్లేనని, వ్యక్తిగత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత, యోగా, నడక, మొక్కల పెంపకం వంటి మంచి అలవాట్లతో ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అసంక్రమణ వ్యాధుల కోఆర్డినేటర్ కాకిరాల వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, శ్రీనివాస్, ఆర్.ఎస్. పద్మ, వసుమతి, రవికిరణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ జన్మదిన సందర్భంగా

**నేడు గోసంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం**

ఖానాపూర్ జూన్ 5 (ప్రజా జ్యోతి ) ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామంలో శనివారం ఉదయం నుంచి మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ ఎస్ హాస్పిటల్ మేనేజ్మెంట్ కొక్కుల ప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు ఖానాపూర్ నియోజక వర్గ ప్రజా నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ ముఖ్య ఝాన్సీ నాయక్ జన్మదిన సందర్భంగా దేవేందర్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మల్ ఎస్ఎస్ చిన్నపిల్లల హాస్పిటల్ ఖానాపూర్ వారి సౌజన్యంతో సర్పంచ్ కొక్కుల సుభద్ర చంద్రశేఖర్ల సహకారంతో జడ్పి ఈ వైద్య శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ప్రకటనలో కోరారు వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు ప్రజా నాయకులు జాన్సన్ నాయక్ అది వాళ్ళు కార్యకర్తలు వైద్య శిబిరంలో ప్రజలకు సేవలు అందించేందుకు పాల్గొనాలని కోరారు ఆర్తో డెంటల్ జనరల్ చిల్డ్రన్స్ ఫిజియో కార్డియాలజిస్ట్ ప్రత్యేక మహిళా డాక్టర్లు తదితరులు పాల్గొంటారన్నారు

## గని ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలి

**బాధితుడిని పరామర్శించిన ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు**





మంచిర్యాల, 5, జూన్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలోని ఆర్కే న్యూటెక్ గనిలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికుడు భూషణవేణి వంశీని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు పరామర్శించారు. నైట్ షిఫ్ట్లో శు క్రవారం ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో సర్ఫేస్ హాలర్ 150 హెచ్పీ యంత్రానికి సంబంధించిన స్లిప్ రింగ్, ఫ్యాన్ ఆకస్మికంగా పెద్ద శబ్దంతో విరిగిపడి ఎగిరిపడటంతో పాటు సేఫ్టీ గార్డ్ కూడా విడిపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో హాలర్ ఆపరేటర్ భూషణవేణి వంశీ దవడ, ముఖ భాగాల్లో తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జెట్టి శంకర్రావు కేంద్ర నాయకులతో కలిసి గని వద్దకు చేరుకుని బాధిత కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం గని అధికారులు, వైద్యులతో మాట్లాడి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుని కరీంనగర్లోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై కార్మికులతో మాట్లాడి వివరాలు సేకరించిన జెట్టి శంకర్రావు, భద్రతా లోపాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గనుల్లో కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు గరిగస్వామి, పేరం రమేష్, గని నాయకులు, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌నకు ‘నితిషా’ ఎంపిక



నేరడిగొండ, జూన్ 05 (ప్రజా జ్యోతి):నవంబర్ 2025లో నిర్వహించిన ‘నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్’( ఎన్.ఎం.ఎం.ఎస్) ఫలితాల్లో కుమారి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8 వ తరగతి విద్యార్థిని పోతగంటి నితిషా ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్‌నకు ఎంపికైంది. ఈ సందర్భం గా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, గ్రామ పెద్దలు కలిసి నితిషాను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినులకు ప్రభుత్వం నుంచి నాలుగేళ్ల పాటు ఏటా రూ.12,000 చొప్పున మొత్తం రూ.48, 000 ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించ డం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామ పెద్దలు మరియు తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్టు బిల్డింగ్ స్థలాన్ని పరిశీలించిన నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి



ఖానాపూర్ జూన్ 5 (ప్రజా జ్యోతి)నిర్మల్ జిల్లా ఖానాపూర్ కోర్టు కు సంబంధించిన పర్మినెంట్ బిల్డింగ్ కోసం కేటాయించిన పట్టణ శివారులోని 110 ఎకరాల భూమిలో కోర్టుకు మంజూరు చేసిన 5 ఎకరాల స్థలాన్ని నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శు క్రవారం శ్రీమతి శ్రీవాణి స్థలానికి వెళ్లి స్వయంగా పరిశీలించారు. త్వరలోనే ఖానాపూర్ కోర్టు పర్మినెంట్ బిల్డింగ్ కోసం కృషి చేస్తానని అన్నారు కార్యక్రమంలో ఖానాపూర్ జే ఎఫ్ సి ఎం మెజిస్ట్రేట్ శ్రీమతి భావిష్య ఏపీపీ ఏజీపీ అసిఫ్ అలీ సీనియర్ న్యాయవాదులు మంత్రరాజం సురేష్,వెంకట్ మహేంద్ర,కిషోర్ నాయక్ ఖానాపూర్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బాశెట్టి శివ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జి నరేంద్రనాథ్ , అశోక్ షబ్బీర్ పాషా వేణు , రవి , తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న కి క్కిరిసిన అద్దె భవనంలో కోర్టు నిర్వహణ తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని వెంటనే భవన నిర్మాణానికి సరిపడా నిధులు మంజూరు చేయించి కోర్టు భవనం నిర్మించాలని న్యాయవాదులు కోరారు

# సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది

## ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు భద్రమైన భవిష్యత్తు

### సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి



**మంచిర్యాల, 5 జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు భద్రమైన భవిష్యత్తు ఉంటుందని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు . ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు భద్రమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. వాతావరణ మార్పులు, కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతితో సమతుల్యతను కాపాడుకోవడం అత్యంత అవసరమని, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సంస్థ ఇప్పటివరకు 15,796 హెక్టార్ల విస్తీర్ణంలో 5.58 కోట్ల మొక్కలను నాటి హరితీకరణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని, గ్రామీణ ప్రాంతాల్లో 2.32 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేసినట్లు వివరించారు . గనుల ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యత కోసం గనుల నుంచి వెలువడే నీటిని శుద్ధి చేసి వ్యవసాయ, గృహ అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతల ఏర్పాటు, ఉద్యానవనాల అభివృద్ధి వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో భాగంగా సంస్థ 245.50 మెగావాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని, 2026లో మరో 233 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని జోడించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు . పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, ఇంధన పొదుపు, వ్యర్థాల తగ్గింపులో అందరూ చురుకుగా పాల్గొనాలని డా. బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపునిచ్చారు. పచ్చని, పరిశుభ్రమైన, సుస్థిరమైన భవిష్యత్తు కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి





**మంచిర్యాల, 5, జూన్ (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు .ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి 15వ డివిజన్‌లో బీజేపీ శ్రేణులు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టాలంటే ప్రతి వ్యక్తి మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న “ఏక్ పేడ్ మా కే నామ్” కార్యక్రమంలో భాగంగా ఈ మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ హరితహారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్‌కుమార్, డేగ బాపు, మోటపలుకుల తిరుపతి, రాయెల్లి మల్లేష్, అవిడపు రాజాబాబు, రంగ శ్రీశైలం, నాంపల్లి శ్రీనివాస్, నల్ల రవి, బైరం లక్ష్మి, నల్లపు రమేష్, ఆడే ప్రేమ్‌సింగ్, బొలిశెట్టి అశ్విన్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన



**జన్నారం,జూన్5(ప్రజాజ్యోతి)**
ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ జన్నారం గ్రామానికి చెందిన కట్టెకోల రాములు శుక్రవారం వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి నిరసన తెలిపారు.తాను ఎస్సీ దళిత కుటుంబానికి చెందిన నిరుపేద నని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని రాములు డిమాండ్ చేశారు.పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా స్పందన లేదని, అర్హులైన వారికి కాకుండా అనర్హులకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి రాములుతో మాట్లాడి అతని సమస్యను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రాములు వాటర్ ట్యాంక్ దిగి కిందికి వచ్చాడు.అనంతరం గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో పోలీసులు చర్చించారు. రాములు దరఖాస్తును పరిశీలించి అర్హత ఉంటే మంజూరు చేయాలని సూచించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్



**మంచిర్యాల, 5, జూన్ (ప్రజాజ్యోతి):**మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు . మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నూతన జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)ని కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు రూ.10 వేల వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, కోడిగుడ్డు, గ్యాస్‌ను ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాజేశ్వరి, ఎం.డి. రఫియా మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల పాఠశాలల్లో అల్పాహారం అమలు సమయంలో కార్మికులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారని తెలిపారు. ఒక్కో కార్మికుడు రూ.30 వేల నుంభి రూ.50 వేల వరకు నష్టపోయిన పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచడంతో పాటు అన్ని కార్మికులకు ఐడి కార్డులు, యూనిఫామ్స్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీమా, మధుణమ్మ, సరిత, బుచ్చమ్మ, రబియా తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన రివిలేషన్ పాఠశాల విద్యార్థిని కొండగొర్ల హర్షిణి




మంచిర్యాల పట్టణంలోని రివిలేషన్ పాఠశాల విద్యార్థిని కొండగొర్ల హర్షిణి బాసర ట్రిపుల్ ఐటీకి సీటు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని రివిలేషన్ విద్యాసంస్థల చైర్మన్ రాపోలు విష్ణువర్ధన్ రావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాపోలు విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ, కొండగొర్ల హర్షిణి కోటపల్లి మండలం ఆల్గాం గ్రామానికి చెందిన విద్యార్థినిగా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా రివిలేషన్ పాఠశాల హాస్టల్‌లో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిందని తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 588/600 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ప్రతిభను కనబరిచిందని తెలిపారు. అంతేకాకుండా బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని, చదువులోనే కాకుండా ఆటలు, నృత్యం, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో కూడా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన హర్షిణి అన్ని రంగాల్లో ప్రతిభావంతురాలిగా నిలిచిందని ఆయన ప్రశంసించారు. హర్షిణి తల్లిదండ్రులు తమ కుమార్తె విజయానికి రివిలేషన్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మిక సంక్షేమానికి కృషి చేసిన అధికారి కురుమ రాజేందర్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల, , 5 జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7, ఆర్కే న్యూటెక్ గనుల ఏజెంట్‌గా విధులు నిర్వహించిన కురుమ రాజేందర్ బదిలీపై శ్రీరాంపూర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వెళుతున్న సందర్భంగా గని యాజమాన్యం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో నాయకులు కురుమ రాజేందర్‌కు పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, కురుమ రాజేందర్ ఆర్కే-7, ఆర్కే న్యూటెక్ గనుల ఏజెంట్‌గా పనిచేసిన కాలంలో కార్మిక సంక్షేమానికి విశేష ప్రాధాన్యత ఇచ్చి అనేక చర్యలు చేపట్టారని అన్నారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ సమర్థవంతమైన ప్రణాళికలతో విజయవంతంగా సాధించి ఆదర్శ అధికారిగా గుర్తింపు పొందారన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, సంస్థ భవిష్యత్ పురోగతి కోసం నిరంతరం కృషి చేసిన అరుదైన అధికారుల్లో కురుమ రాజేందర్ ఒకరని కొనియాడారు. శ్రీరాంపూర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు గరిగస్వామి, పేరం రమేష్, అశోక్, ఏరియా కార్యదర్శి బొలిశెట్టి శ్రీకాంత్, పిట్ కమిటీ సభ్యులు నాగరాజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగానే కాదు పర్యావరణ పరిరక్షణలోనూ ముందువరుసలో సింగరేణి సంస్థ




శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

మంచిర్యాల, 5, జూన్ (ప్రజాజ్యోతి): అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగానే కాకుండా పర్యావరణ పరిరక్షణ బాధ్యతలోనూ సింగరేణి సంస్థ ముందువరుసలో నిలుస్తోందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని శుక్రవారం సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ప్రాంగణంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్క నాటారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐకే ఓసీపీలో సుమారు 2,000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జీఎంతో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ.ఎ. రెడ్డి, ఏరియాకు చెందిన వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈఈ వీరేశం మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా నియంత్రించాలని కోరారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ప్రకృతికి హానికరం కాని, త్వరగా భూమిలో కలిసిపోయే వస్తువులను వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించే పోస్టర్లను జీఎం మునిగంటి శ్రీనివాస్ విడుదల చేశారు. జీఎం శ్రీ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ దశాబ్దాలుగా కోట్లాది మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణను ఒక ఉద్యమంలా కొనసాగిస్తోందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 15 వేల హెక్టార్లలో, శ్రీరాంపూర్ ఏరియాలో 1,500 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో హరితీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఓబీ డంపులు, ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉత్పత్తి పూర్తైన ప్రాంతాల్లో కూడా పెద్దఎత్తున మొక్కలు పెంచుతున్నామని పేర్కొన్నారు. దీనివల్ల గతంతో పోలిస్తే సింగరేణి ప్రాంతాల్లో 2--3డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గుదల కనిపిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎం (సేఫ్టీ) విజయ్ కుమార్, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, డీజీఎం (ఇంటర్నల్ ఆడిట్) దామోదర్ రావు, ఇతర విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేర పరిశోధనలో నైపుణ్యం, ఖచ్చితత్వం పెంపు కోసం పోలీసు అధికారులకు ప్రత్యేక శిక్షణ





**మంచిర్యాల, 5, జూన్ (ప్రజా జ్యోతి):** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన సీఐలు, ఎస్సైలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, కోర్టుల్లో నిందితులకు తగిన శిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సిద్ధం చేయడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని తెలిపారు. "టెక్ టీమ్ వర్టికల్" అంశంపై నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సుల్తానాబాద్ ఇన్‌స్పెక్టర్ రంజిత్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక సైబర్ దర్యాప్తు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా నేరాల గుర్తింపు, డిజిటల్ సాక్ష్యాల సేకరణ, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, సీసీటీవీ ఫుటేజ్‌ను శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరచడం, ఫోరెన్సిక్ సైన్స్ వినియోగం, వేలిముద్రలు, డీఎన్ఏ ఆధారాల పరిరక్షణపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే తాజా చట్టాలు, న్యాయపరమైన మార్పులు, నాణ్యమైన చార్జిషీట్‌ల తయారీ ద్వారా కేసుల విచారణ వేగవంతం చేయడం వంటి అంశాలపై కూడా శిక్షణ ఇచ్చారు. డిజిటల్ పరికరాల వినియోగం, డేటా నిర్వహణ, సైబర్ భద్రత, ఆన్‌లైన్ నేరాల దర్యాప్తు, సమాచార భద్రత, సాంకేతిక ఆధారాల పరిరక్షణపై ఐటీ కోర్ సిబ్బంది వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది కూడా నూతన టెక్నాలజీపై పట్టు సాధించడం అత్యంత అవసరమని తెలిపారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు దర్యాప్తు నైపుణ్యాలను పెంపొందించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంలో దోహదపడతాయన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

బిజెపి నాయకులు మున్నా రాజా సిసోడియా, తులా మధుసూదన రావు

**మంచిర్యాల, 5,జూన్ (ప్రజాజ్యోతి):**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బిజెపి నాయకులు మున్నా రాజా సిసోడియా, తులా మధుసూదన రావు లు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నా రాజా సిసోడియా ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేషన్‌లోని 20 వ, 38 వ డివిజన్లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు ప్రజలకు పర్యావరణ పరిరక్షణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్నా రాజా సిసోడియా మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. నేడు నాటిన మొక్కలు భవిష్యత్తులో వృక్షాలుగా ఎదిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులు, పెద్దలు, పిల్లల పేర్లపై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల నాటకం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు తులా మధుసూదన్ రావు మాట్లాడుతూ,



మంచిర్యాల పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఓపెన్‌కాస్ట్ మైనింగ్, అడవుల నరికివేత, నదుల నుంచి ఇసుక తవ్వకాలు, థర్మల్ పవర్ ప్లాంట్ల కాలుష్యం ప్రధాన కారణాలని ఆరోపించారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల అధిక ఉష్ణోగ్రతలు, దుమ్ము ధూళి పెరిగి ప్రజలు వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడాలంటే ప్రజలు వర్షాకాలంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొలిశెట్టి తిరుపతి, దాస్య నాయక్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, బొగ్గు శ్రీధర్, కార్ల వెంకటేష్, గోపాల్ నాయక్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తు నుంచి యువతను కాపాడుదాం

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి... లేకపోతే జైలుకే

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన సీపీ







**మంచిర్యాల, 5,జూన్ (ప్రజాజ్యోతి):** గంజాయి మత్తు నుంచి యువతను కాపాడుదామని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, లేకపోతే జైలుకే అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై చికిత్స పొందుతున్న వ్యక్తులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల డీసీపీ భాస్కర్ తో కలిసి శుక్రవారం సందర్శించారు. గంజాయి నిర్మూలనతో పాటు మత్తు పదార్థాలకు బానిసైన వారిలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ఏర్పాటు చేసిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని డి-అడిక్షన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి చికిత్సా విధానాలపై వివరాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీపీ, 15 రోజుల చికిత్సా కాలంలో ప్రతి ఒక్కరిలో సానుకూల మార్పు రావాలని ఆకాంక్షించారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, గంజాయి బాధితుల్లో సత్ప్రవర్తన మరియు సానుకూల ఆలోచనలు పెంపొందించడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. వారి ప్రవర్తనలో లేదా శారీరక పరిస్థితిలో ఏవైనా అసాధారణ మార్పులు గమనించిన వెంటనే స్థానిక పోలీసులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. చికిత్స అనంతరం మళ్లీ మత్తు పదార్థాలను వినియోగిస్తున్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. గంజాయి విక్రేతలు, మత్తు పదార్థాల సరఫరాదారులపై పోలీసుల నిరంతర నిఘా కొనసాగుతోందని తెలిపారు. డ్రగ్స్ రహిత కమిషనరేట్ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, వైద్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంచిర్యాల 7వ డివిజన్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ



**మంచిర్యాల, 5, జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో, మంచిర్యాల మేయర్ ధరణి మధుకర్ సారథ్యంలో, స్థానిక 7వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుల రవీందర్ అధ్యక్షతన శుక్రవారం 7వ డివిజన్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభను నిర్వహించారు. ఈ సభకు స్థానిక సి.ఐ. ఆకుల అశోక్, స్థానిక ఎస్.ఐ. మేకల సంతోష్, 7వ వార్డు ఇంచార్జి చిలుక మల్లేశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల రాయమల్లు, ప్రభుత్వ పాఠశాల ఇంచార్జి రమేష్, మెప్మా నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మమత మరియు ప్రవలిక, వార్డు ఆఫీసర్ మరియు జూనియర్ అసిస్టెంట్ హరీష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం, పెన్షన్ కార్యక్రమాల అమలు విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి తిరుపతి, జక్కుల శ్రీనివాస్, మొగిలి చంద్రన్న, గండు మల్లయ్య, శెనిగరం భూమన్న, మహిళా నాయకురాలు కొప్పర్తి రాజేశ్వరి, పాముల లక్ష్మీ, తాండ్ర శారద, ఆకుదరి జ్యోతి, యువ నాయకులు గజ్జెల పవన్, కలవల రాకేష్, జమాల్పూర్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మండల వ్యవసాయ విస్తరణాధికారులకు ఘనంగా సన్మానం



**తాండూర్: జూన్ 5 ప్రజా జ్యోతి** తాండూర్ మండలంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల విస్తరణాధికారులుగా పని చేస్తూ బదిలీపై వెళ్తున్న ఏఈవోలు యు శంకర్, వివి ధనలక్ష్మి లను శుక్రవారం రోజున కొత్తపల్లి రైతు వేదికలో మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, రైతులు, ఆదర్శ రైతులు, మండలంలోని విత్తన దుకాణాల యజమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజం అని అన్నారు. ఉద్యోగులు ఏ ప్రాంతంలో పనిచేసినను ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని కోరారు. బదిలీపై వెళ్ను న్న ఏఈఓ లు యు శంకర్ కు వాంకిడి మండలానికి బదిలీ కాగా, వివి ధనలక్ష్మి నెన్నల మండలానికి బదిలీ అయ్యారు. వీరి స్థానంలో రెబ్బెన మండలం నుండి రాకేష్,అలాగే భీమారం మండలం నుండి మౌనిక లు ఏఈఓ లుగా తాండూర్ మండలానికి బదిలీపై వచ్చారు. నూతన ఏఈఓ లను సైతం మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, రైతులు, మండలంలోని విత్తన దుకాణాల యజమానులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల వ్యవసాయాధికారి కే సుష్మ, ఏఈఓ వెంకటేష్ , తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద బోయిన శంకర్, మాజీ ఎంపీపీ సిరంగిశంకర్, కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకటేష్, ద్వారకాపూర్ సర్పంచ్ మాసాడి తిరుపతి, గోపాల్ నగర్ సర్పంచ్ గాట్ల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ ఉమారాణి, మసాడి తిరుపతి, ఎం శ్రీనివాస్,సుందిళ్ల భూమయ్య, ఎం గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దత్తు దొర, ఎం శ్రీరాములు, మొగిలి శంకర్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ పర్యావరణ స్పృహతో భూమి తల్లి రక్షణకు పూనుకోవాలి

### ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి

### సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి





**మంచిర్యాల, 5, జూన్ (ప్రజా జ్యోతి):** ప్రతీ ఒక్కరూ పర్యావరణ స్పృహతో భూమి తల్లి రక్షణకు పూనుకోవాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని పెంచుతూ పర్యావరణానికి దోహదపడాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి సందేశం ఇస్తూ, విధి నిర్వహణలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ప్రతి ఒక్కరూ పర్యావరణ స్ఫూర్తిని పాటించాలని సూచించారు. ప్రకృతి పరిరక్షణను జీవన విధానంలో భాగం చేసుకోవాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరూ పర్యావరణ ప్రతిజ్ఞ స్వీకరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్) టి. శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు. అలాగే వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించేందుకు సంకల్పించారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. పచ్చదనం పెంపు, కాలుష్య నియంత్రణ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలపై ఉద్యోగులు, ప్రజలకు సందేశాలు అందించారు. పర్యావరణ పరిరక్షణలో సింగరేణి సంస్థ ఎప్పటినుంచో ముందంజలో ఉంటోందని, ప్రకృతి సంరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా సంస్థ అధికారులు తెలిపారు.

# ఎస్టీపీపీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### – ఈడీ చిరంజీవి



**జైపూర్ జూన్ 5:ప్రజా జ్యోతి** పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ చిరంజీవి అన్నారు. జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ 'ఏక్ పెడ్ మా కే నామ్' (తల్లి పేరు మీద ఒక చెట్టు), రాష్ట్ర ప్రభుత్వ 'వన మహోత్సవం' కార్యక్రమాల్లో భాగంగా ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సర్వీస్ బిల్డింగ్ నుంచి ఫ్లై యాష్ సైలో వరకు పర్యావరణ నడక నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ డి చిరంజీవి మాట్లాడుతూ ప్రకృతి మానవాళికి జీవనాధారమని అడవుల నరికివేత పెరుగుతున్న కాలుష్యం ప్లాస్టిక్ వినియోగం కారణంగా వాతావరణ మార్పులు వేగంగా చోటుచేసుకుంటున్నాయని అన్నారు. భూతాపం పెరగడం వల్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని కొత్త రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా పత్తి సంచులను వినియోగించాలని కోరారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించడంతో పాటు కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఏడాది మొక్కల నాటక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ 'ప్రకృతి స్ఫూర్తితో వాతావరణం కోసం మన భవిష్యత్తు కోసం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎం (పీసీఎస్ అండ్ ఓ అండ్ ఎం) మదన్‌మోహన్, ఏజీఎం (పీసీఎస్) సూర్యనారాయణ రాజు, ఏజీఎం (ఈ అండ్ ఎం) వీవీ సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ సుదేష్ జకాహర్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ కార్యదర్శి సంతోష్ కుమార్, పవర్‌మెక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, డీజీఎం (ఎన్విరాన్‌మెంట్) వాసుదేవమూర్తి, ఎస్ఈ (సివిల్) బి.రాము, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఇసుక రవాణాపై ఉక్కుపాదం

### 'మన ఇసుక వాహనం' యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి: కలెక్టర్ హరిత

### సార్సాల వాగు వద్ద ట్రాక్టర్లు తనిఖీ



**ఆసిఫాబాద్ జూన్ 5 ప్రజా జ్యోతి** జిల్లాలో సరైన అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె. హరిత హెచ్చరించారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం కొత్తసార్సాల గ్రామం వద్ద సార్సాల వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి అనుమతి పత్రాలు పరిశీలించారు.వాగుల నుంచి ఇసుక, చెరువుల నుంచి మట్టిని అనుమతి లేకుండా తరలించడాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి 'మన ఇసుక వాహనం' యాప్ ప్రారంభించిందని, ఇసుక తరలించే వారు తప్పనిసరిగా యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని అనుమతి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ట్రాక్టర్ల డ్రైవర్లు పాల్గొన్నారు.

## 12 రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు పూర్తి

### షియర్ వాల్ టెక్నాలజీతో సరికొత్త రికార్డు

### కొఠారి గ్రామంలో సీఎం చేతుల మీదుగా ప్రారంభం: కలెక్టర్ హరిత



**కేరమేరి జూన్ 5 ప్రజా జ్యోతి** షియర్ వాల్ టెక్నాలజీతో కొఠారి గ్రామంలో కేవలం 12 రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించినట్లు వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా, నిర్ణీత వ్యయపరిమితి రూ.5 లక్షలలో పూర్తయ్యేలా ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. 10 నుంచి 15 రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.గృహ ప్రవేశాల నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి 10 రోజులుగా జరుగుతున్న ఇంటి నిర్మాణపు పనులను పరిశీలించారు. ఆ రోజు షెటరింగ్ పనులు పూర్తయి కాంక్రీట్ పోయడానికి సిద్ధంగా ఉందని, బుధవారం కాంక్రీట్ పోయగా, గురువారం సాయంత్రం డీ షట్టరింగ్ చేశామని వివరించారు.దాదాపు సివిల్ పనులన్నీ పూర్తయ్యాయని మరో వారం రోజుల్లో ఫినిషింగ్ పనులు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవచ్చని తెలిపారు. ఇంత వేగంగా ఇంటి నిర్మాణం పూర్తవుతుందన్న సాంకేతికతను చూసి కొఠారి వాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఇది ఆధునిక సాంకేత విప్లవమని, 10 రోజుల్లోనే సొంత ఇంటిని నిర్మించుకునే మహత్తర అవకాశమని కలెక్టర్ హరిత పేర్కొన్నారు.

# సింగరేణి పరిధిలో సుమారు 15 వేల హెక్టార్లలో 5.5 కోట్లకు పైగా మొక్కలు,

**శ్రీరాంపూర్ ఏరియాలో 22 లక్షలకు పైగా మొక్కలు నాటాము**

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీల విజేతలకు బహుమతులు**






**మంచిర్యాల, 5, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి పరిధిలో సుమారు 15 వేల హెక్టార్లలో 5.5 కోట్లకు పైగా మొక్కలని, శ్రీరాంపూర్ ఏరియాలో 22 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు నాటడం జరిగిందని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత అని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు .ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు "ప్రకృతితో ప్రేరణ" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని చాటిచెప్పే విధంగా వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జీఎం మునిగంటి శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వాతావరణ మార్పులు, రోజురోజుకూ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణపై ఉద్యోగుల అభిప్రాయాలను స్వీకరించారు. లా విభాగానికి చెందిన మల్లేష్, ఫైనాన్స్ విభాగానికి చెందిన రాణి రుద్రమ పర్యావరణ ప్రాముఖ్యత, భావితరాల కోసం దాని సంరక్షణ అవసరాన్ని ఉదాహరణలతో వివరించడంతో పాటు పాటల ద్వారా సందేశాన్ని అందించారు. అనంతరం జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యత అని అన్నారు. 32 సంవత్సరాల క్రితం అప్పటి జీఎం బాలకృష్ణ ప్రారంభించిన మొక్కల పెంపకం కార్యక్రమం నేడు సింగరేణి వ్యాప్తంగా నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందన్నారు. సింగరేణి పరిధిలో సుమారు 15 వేల హెక్టార్లలో 5.5 కోట్లకు పైగా మొక్కలు, శ్రీరాంపూర్ ఏరియాలో 22 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ హరిత కార్యక్రమాల ఫలితంగానే గతంతో పోలిస్తే సింగరేణి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయని చెప్పారు. నీరు, భూమి, గాలి కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, ఏరియా ఇంజనీర్ రమణరావు, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, ఏరియా సర్వేయర్ నర్సింగారావు, డీవైపీఎం కిరణ్, సీనియర్ పీఓలు సురేందర్, ప్రశాంత్, మురళి, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, పిట్ సెక్రటరీ సందీప్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ లో జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పాల్గొన్న జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన జిల్లా అండ్ సెషన్స్ న్యాయమూర్తి ఏ. వీరయ్య**

**ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణం లో మొక్కలు నాటిన ముఖ్య అధితులు**



**మంచిర్యాల, 5, జూన్ (ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఐటీఐ, మంచిర్యాలలో జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రకృతిని కాపాడడం ద్వారానే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని ఈ సందర్భంగా వక్తలు అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన జిల్లా అండ్ సెషన్స్ న్యాయమూర్తి ఏ. వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. నిరోషా. స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ (ఎక్సైజ్ కోర్టు) బి. కృష్ణ తేజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త సత్తయ్య, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మొహమ్మద్ సమ్దానీ, న్యాయవాదులు ఆర్. రాములు, సదయ్య, ఏ. శ్రీనివాస్, రామ్ రెడ్డి, మల్లారెడ్డి, కిట్టె తిరుపతి ,జిల్లా పరిపాలనాధికారి సూర్యకాంత్, జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది, ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల ప్రిన్సిపాల్ వై. రమేష్, ట్రైనింగ్ ఆఫీసర్ సునీల్, ఐటీఐ సిబ్బంది, విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం పర్యావరణంపై అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజంలో హరితహారం ప్రాధాన్యతను చాటిచెప్పిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న దేవ్‌జీని పరామర్శించిన "తెలంగాణ రక్షణ సేన" చీఫ్ కల్వకుంట్ల కవిత



**మంచిర్యాల, 5, జూన్ (ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతూ కొంపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా దేవ్‌జీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కవిత, ఆయనకు అందుతున్న వైద్య చికిత్సపై ఆస్పత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి, చికిత్స విధానం గురించి వైద్య బృందంతో చర్చించారు. దేవ్‌జీ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించిన కవిత, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్య సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమిపై న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి



**జైపూర్ జూన్ 5 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన జునుగురి లక్ష్మి శుక్రవారం జైపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ పరిధిలోని సర్వే నెం. 347లో గల భూమిని తమ కుటుంబం గత 30 సంవత్సరాలుగా నిరంతరాయంగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఆమె తెలిపారు.ఆ భూమికి సంబంధించి తమ వద్ద పట్టాదారు పాస్‌బుక్ లేదా ఇతర రెవెన్యూ పత్రాలు లేవని పేర్కొన్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు ఆ భూమిని తమ పేర్లపై పట్టా చేసుకుని ఇతరులకు విక్రయించినట్లు తెలిసిందని, ప్రస్తుతం కొందరు వ్యక్తులు వచ్చి ఆ భూమి తమదేనని చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సర్వే నెం. 347కు సంబంధించిన పూర్తి రెవెన్యూ రికార్డులను పరిశీలించి, భూమి యాజమాన్యంపై సమగ్ర విచారణ నిర్వహించాలని తహసీల్దార్‌ను కోరారు. విచారణ పూర్తయ్యే వరకు ఆ భూమిపై ఎలాంటి క్రయవిక్రయాలు లేదా ఇతర లావాదేవీలు జరగకుండా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వినతి పత్రంలో అభ్యర్థించారు.

# జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలి

**కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం పెండింగ్ అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**

**భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి**

**కోల్ ఇండియా అపెక్స్ జేసీసీ సమావేశంలో బీఎంఎస్ డిమాండ్**

**మంచిర్యాల, 5, జూన్ (ప్రజా జ్యోతి):** జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని, కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం పెండింగ్ అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి శుక్రవారం జరిగిన కోల్ ఇండియా అపెక్స్ జేసీసీ సమావేశంలో బీఎంఎస్ తరపున డిమాండ్ చేశారు. కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఆధ్వర్యంలో కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం, కోల్‌కతాలో శుక్రవారం నిర్వహించిన అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ (అపెక్స్ జేసీసీ ) సమావేశంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి కార్మికుల సమస్యలను బలంగా ప్రస్తావించారు. సంస్థలో కార్మిక-యాజమాన్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి, కార్మిక సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని తెలిపారు . కార్మికులకు సంబంధించిన పలు సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వేతన సవరణ, సేవా నిబంధనలు, సంక్షేమ పథకాలు, భద్రతా ప్రమాణాలు, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకోవడానికి జేబీసీసీఐ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కోల్ ఇండియా భవిష్యత్తు




అభివృద్ధి, ఉత్పాదకత పెంపు, కార్మికుల సంక్షేమం పరస్పర అనుసంధానమై ఉన్నాయని పేర్కొంటూ, యాజమాన్యం కార్మిక సంఘాల సూచనలను సానుకూలంగా పరిగణించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో కోల్ ఇండియా యాజమాన్య ప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాల జాతీయ నాయకులు పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుతూ... పర్యావరణాన్ని కాపాడుకుందాం...

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**లక్షెట్టిపేట జూన్ 5(ప్రజాజ్యోతి):** మొక్కలు నాటుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఎ పి ఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, అధికారులతో కలిసి హాజరై స్వచ్ఛ గ్రామం- సురక్షిత జలవాయు పథకంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రత్యామ్నాయమైన పర్యావరణహిత వస్తువులను వినియోగించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. చెట్లు నాటడమే కాకుండా నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకేలా కృషి చేయాలని, ప్లాస్టిక్ కవర్లు, సంచులు, బాటిళ్ల వినియోగించడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని తెలిపారు. మరియు పారిశుధ్య నిర్వహణలో భాగంగా పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని




అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతిలో సేంద్రియ వ్యవసాయ సాగు చేయాలని, ఒకే రకమైన పంట కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత: చైర్‌పర్సన్ సంధ్యారాణి



**రామకృష్ణాపూర్,జూన్ 5 (ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి,రాజా రమేష్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల వల్ల భవిష్యత్ తరాలకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చని చెట్లు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెద్ద చెట్లుగా పెంచే బాధ్యత ప్రతి పౌరుడిదేనని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత,శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు వృక్షాలు కీలకపాత్ర పోషిస్తాయి,సమతుల్యతను కాపాడా లంటే అడవుల పెంపకమే మార్గం

**పెరుగు తున్న కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణ సమతుల్య తను కాపాడాలి**

**రాబోయే తరాలకు ఆస్తు లు ఇవ్వకపోయినా పర్వాలేదు. కానీ పీల్చు కోవడానికి స్వచ్ఛమైన గాలిని,పచ్చని పర్య వరాన్ని అందించాలి:**

**సిర్పూర్ (టి) జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అజయ్ ఉల్లం:**



**జూన్ 5, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)లో పర్యావ రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అటవీ శాఖ ఆధ్వర్యంలో సిర్పూర్ (టి) మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణ లో మొక్కలు నాటిన జూనియర్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి అజయ్ ఉల్లం, అనంతరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, న్యాయస్థాన కార్యాలయ ఇన్చార్జి సుప్రిండెంట్ ప్రశాంత్, డిప్యూటీ రేంజ్ అధికారులు ప్రవీణ్ కుమార్, తిరుపతి, సెక్షన్ ఆఫీసర్లు తులసీదాస్, మోహన్ రావు, వరుణ్, అక్తర్, రజిత,కోర్టు సిబ్బంది తో కలిసి ర్యాలీలో సిర్పూర్ (టి) ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అజయ్ ఉల్లం ప్రపంచ పర్యావరణ అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. న్యాయ మూర్తి అజయ్ ఉల్లం మాట్లాడుతూ.. మానవ మనుగడకు వృక్షాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి, పర్యావరణ సమతుల్య తను కాపాడాలంటే అడవుల పెంపకం ఒక్కటే మార్గం అని అన్నారు. రాబోయే భావితరాలకు మనం ఆస్తులు ఇవ్వక పోయినా పర్వా లేదు కానీ, పీల్చుకోవడానికి స్వచ్ఛమైన గాలిని, పచ్చని పర్యావర ణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైనా ఉందని సూచించారు. పెరుగు తున్న ప్లాస్టిక్ భూతాన్ని కూడా తరిమివే యాల్సిన అవసరంఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు, వాచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులు ప్రారంభం

"ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక కల": కౌన్సిలర్ రాపర్తి కార్తీక్

కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన కౌన్సిలర్



**ఆసిఫాబాద్ జూన్ 5 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణంలోని 11వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. గడ్డం అనూష గౌతం ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. 11వ వార్డు కౌన్సిలర్ రాపర్తి కార్తీక్ కొబ్బరికాయ కొట్టి స్లాబ్ వర్క్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక కల. ఆ కలను నిజం చేసే దిశగా మరో ముందడుగు పడింది" అని అన్నారు. ప్రజల గృహ కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని తెలిపారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తున్నామని, లబ్ధిదారులు ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ సూచించారు.

## ఆపదలో ఆదుకుంటున్న సీఎంఆర్ఎఫ్: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చరణ్

రాజుర గ్రామంలో బాధితురాలికి రూ.17 వేల చెక్కు అందజేత

కాంగ్రెస్ నాయకులతో కలిసి చెక్కు పంపిణీ



**ఆసిఫాబాద్ జూన్ 5:ప్రజా జ్యోతి** ఆపదలో ఉన్న పేద వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో లబ్ది చేకూరుస్తుందని ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలం రాజుర గ్రామానికి చెందిన లోనారే సునీతకు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.17,000 విలువ గల చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాల బారిన పడిన నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందించే సాయాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చునార్కర్ విక్రమ్, బోయిరే సుబ్బారావు, మనోహర్, భావుజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ తప్పనిసరి: ఎస్సై శ్రీధర్



**రామకృష్ణాపూర్,జూన్ 5 (ప్రజా జ్యోతి):**స్థానిక సింగరేణి స్టేడియం,పార్కులో కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ఎస్సై శ్రీధర్ కలిసి అభినందించారు. గత నెల జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన ఎనిమిది మంది విద్యార్థులను అభినందిస్తూ, వారికి సేఫ్టీ ఎక్విప్మెంట్స్ అందజేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాలెంట్ ఉండి ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు టోర్నమెంట్లలో పాల్గొనేందుకు తన వంతు ఆర్థిక సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని, ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులకు చక్కని శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ జూల శ్రీనివాస్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ వడివేలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో జపాన్ సంస్థలు ఎక్కువ పెట్టుబడులు పెట్టాలి

యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి, వ్యవ సాయ టెక్నాలజీ వైద్య రంగాల్లో ఇచ్చిపుచ్చు కునేధోరణికనబరిచాలి

జపాన్ ప్రజాప్రతినిధులకు సూచించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు:



**జూన్ 5, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి ఎమ్మెల్యే పాల్వా హరీష్ రావు హైదరాబాద్ శాసన మండలి కమిటీ హాల్ లో జపాన్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షులు జరిగిన జపాన్ ప్రజా ప్రతినిధు లతో సమావేశంలో సిర్పూర్(టి) శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు జపాన్ ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ రావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో జపాన్ సంస్థలు ఎక్కువగా పెట్టుబడులు పెట్టాలని కోరారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ టెక్నాలజీ అదేవిధంగా వైద్య రంగాల్లో ఇచ్చి పుచ్చునే ధోర ణి కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, శాసన మండలి సభ్యులు డా. బల్మూర్ వెంకట్, డా. దాసో జు శ్రవణ్, అంజి రెడ్డి, అద్దంకి దయాకర్,అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లోని మాన్ ఫోర్ట్ సోషల్ జస్టిస్ ఇన్ స్టి ట్యూట్ ఆధ్వర్యంలో

తెలంగాణ అండ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా విజిలెన్స్ కమిటీ, సెంట్ర ల్ విజిలెన్స్ కమిటీ సభ్యులకు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం, ఆర్టీఐ చట్టం పై అవగాహన సదస్సు:

పాల్గొన్న ఎంసిఆర్, హెచ్ఆర్డి ట్రైనర్ మొహమ్మద్ అష్రఫ్:



**జూన్ 5, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** హైదరాబాద్‌లోని మాన్‌ఫోర్ట్ సోషల్ జస్టిస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ అదే విధంగా తెలంగాణ రాష్ట్రాల జిల్లా విజిలెన్స్ కమిటీ,సెంట్రల్ విజిలెన్స్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టిఐ ఆక్టివిస్టు ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి ట్రేనర్ మొహమ్మద్ ఆశ్రఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం-1989 అదేవిధంగా సమాచార హక్కు చట్టం- 2005 అమలుపై సమగ్రం గా వివరించి, విశ్లేషించి, క్లుప్తకరించి అవగాహన కల్పించారు. చట్టాల ప్రధాన లక్ష్యాలు, ప్రజలకు కల్పించిన హక్కులు, బాధ్యతలు, రక్షణ చర్యలను తెలిపారు. ఎస్సీ,ఎస్టీలపై జరిగే వివక్ష, దాడులు, అన్యాయాలను అరికట్టేందుకు చట్టంలో ఉన్న నిబంధనలను వివరించారు.బాధితు లకు అందే న్యాయ సహాయం, పరిహారం, పునరావాస చర్యలపై అవగాహన కల్పించారు. జిల్లా విజిలెన్స్ కమిటీల పాత్ర, బాధ్యతలు, పర్యవేక్షణ విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సమాచార హక్కుచట్టం-2005 ద్వారా ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ఎలా పెరుగుతుందో వివరించారు. ప్రజలు సమాచార హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారాన్ని పొందే విధానాన్ని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సమాచార హక్కు చట్టం కీలక సాధనమని పేర్కొన్నారు. సభ్యులు చట్టాల అమలు లో ఎదురయ్యే సవాళ్లపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పలు అంశాలపై ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. చట్టాలపై అవగాహన పెరగడం ద్వారా సమాజంలో న్యాయం, పారదర్శకత మరింత బలోపేతం అవుతాయని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన**

**హుడ్కిలి గ్రామ పంచా యతీ సర్పంచ్ రామ్టెంకి శవంత బాయి,యువజన కాంగ్రెస్ నాయకులు తరుణ్ కిర్మరే:**



**జూన్ 5, సిర్పూర్ ((టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని హుడ్కుల్లి గ్రామపంచా యతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన హుడ్కిలి గ్రామపంచాయతీ సర్పంచ్ శవంత భాయి యువజన కాంగ్రెస్ నాయకులు తరుణ్ కిర్మరే గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం అత్యంత ఉత్సాహంగా జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో హుడ్కిలి గ్రామ సర్పంచ్ రామ్టెంకి శవంతబాయి, సిర్పూర్ (టి) మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తరుణ్ కిర్మరే ముఖ్య అతిథులుగా పాల్గొని స్వహస్తాలతో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ కిర్మరే మాట్లాడుతూ.. పెరుగు తున్న కాలుష్యం నుండి భూమిని, మానవాళిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యా వరణాన్ని సంరక్షించడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని అని అన్నారు. ప్రతి పౌరుడి కనీస కర్తవ్యమని సూచించారు. హుడ్కిలి గ్రామాన్ని పచ్చదనంతో ఆదర్శవంతంగా తీర్చి దిద్దడానికి యువత ముందుకు రావాలని నాటిన ప్రతి మొక్కను వృక్షంగా మార్చే వరకు సంరక్షించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. సర్పంచ్ శవంత బాయి మాట్లాడు తూ..... పర్యావరణ దినోత్సవం నాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడం సంతోషకరమని అన్నారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించ డానికి పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని, అన్నారు. గ్రామస్తులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ శవంత బాయి గ్రామస్తుల ను సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామ యువతీ యువకులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టి క్ వినియోగాన్ని తగ్గించి మన వంతు భాగస్వామ్యం అందిం చాలి**

**ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 5 (ప్రజా జ్యోతి)**మారుతున్న వాతావరణ పరి స్థితులు, గ్లోబల్ వార్మింగ్ సవా ళ్లను ఎదుర్కోవడానికి అడవు లను రక్షించుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొ ని శుక్రవారం ఆదిలాబాదు గ్రామీణ మండలం యాపల్ గూడ బీట్‌లో అడవుల పున రు జ్జీవనం కోసం సరికొత్త హై డెన్సిటీ మిక్స్ ప్లాంటేషన్ వి ధానంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించా రు. ఈ బృహత్తర కార్యక్రమం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్, జిల్లా అటవీ అధికారి ప్ర శాంత్ బాజీరావు పాటిల్ ల తో కలిసి కలెక్టర్ ముఖ్య అతి థిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ ప్రపంచ పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తీర్ణం పెంపుదలే ధ్యేయంగా ప్రభు త్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృతం అవగాహన కల్పి స్తూ సంరక్షిస్తుందని అన్నారు. మారుతున్న వాతావరణ పరి స్థితులు, గ్లోబల్ వార్మింగ్ సవా ళ్లను ఎదుర్కోవడానికి అడవు లను రక్షించుకోవడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వా మ్యంతో పచ్చద నం – ప్రగతికి ప్రణాళిక" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఎంత ము ఖ్యమో, వాటిని వృక్షాలుగా మార్చే వరకు సంరక్షించడం అంతకంటే ముఖ్యమని, నాటి న ప్రతి మొక్కను బ్రతికించు కునేలా అధికారులు, ప్రజలు సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామా జిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ విని యోగాన్ని తగ్గించి తమ వం తు బాధ్యత గా మెలగని సూ చించారు. ప్రకృతి సమతు ల్య త దెబ్బతింటే మానవాళి మ నుగడకే ప్రమాదమని, భవి ష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మ నందరిపై ఉందని గుర్తుచేశా రు. పోలీస్ శాఖ తరఫున జి ల్లా వ్యాప్తంగా మొక్కల పెంప కానికి, అడవుల రక్షణకు పూర్తి సహకారం అందిస్తామని పే ర్కొన్నా రు. ప్రజల భాగస్వా మ్యంతోనే ఈ హరిత సంకల్పం విజయవంతం అవుతుం దని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ ప ర్సన్ బండారి అనూష, ఆది లాబాదు మార్కెట్ కమిటీ చై ర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ ని రోష, డిఎస్పీ జీవన్ రెడ్డి, ఎఫ్డి ఓ అరవింద్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు. విద్యార్థులు, అటవీ, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.

## ఇప్పల్‌నవేగంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సర్పంచ్ కాట్లే నీలాబాయి చేతుల మీదుగా శంకుస్థాపన

గ్రామస్తుల హర్షాతిరేకాల మధ్య పనులు మొదలు



**ఆసిఫాబాద్ జూన్ 5 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం లోని ఎల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇప్పల్‌నవేగం గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ కాట్లే నీలాబాయి కొబ్బరికాయ కొట్టి, పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామంలో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నిధులు మంజూరయ్యి పనులు మొదలుపెట్టడం సంతోషంగా ఉందని సర్పంచ్ నీలా బాయి తెలిపారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని, నాణ్యతతో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. సీసీ రోడ్డు నిర్మాణంతో తమ సమస్య తీరుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## వాగుల, చెరువుల నుండి మట్టిని ఇసుకను సరైన అనుమతి పత్రా లు అక్రమ రవాణా చేస్తే కఠిన చట్టరీత్యా చర్యలు

యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాలి, ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలిస్తున్న

కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత:



**జూన్ 5 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సరైన అనుమతు లు లేకుండా ఇసుక, మట్టి అక్రమంగా రవాణా చేస్తే కఠిన చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె. హరిత హెచ్చరించారు. శుక్రవారం సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్‌నగర్ మండలం కొత్తసార్సాల గ్రామం వద్ద సార్సాల వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి అనుమతి పత్రాలు పరిశీలించారు. వాగుల నుంచి ఇసుక, చెరువుల నుంచి మట్టిని అనుమతి లేకుండా తరలించడాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి 'మన ఇసుక వాహనం' యాప్ ప్రారంభించిందని, ఇసుక తరలించే వారు తప్పని సరిగా యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని అనుమతి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ట్రాక్టర్ల డ్రైవర్లు పాల్గొన్నారు.

## మాజీ పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

రెండేళ్ల సేవలకు గుర్తింపుగా సర్పంచ్ ఆనందరావు సత్కారం

ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్ష



**కేరమేరి జూన్ 5 ప్రజా జ్యోతి** కేరమేరి గ్రామ పంచాయతీ మాజీ పంచాయతీ కార్యదర్శి శ్రీ గణేష్‌ను గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ అభివృద్ధికి అందించిన అంకితభావంతో కూడిన సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. గౌరవనీయ సర్పంచ్ శ్రీ పెందోర్ ఆనందరావు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గణేష్‌కు శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. గ్రామ పంచాయతీకి ఆయన అందించిన సేవలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని సర్పంచ్ ఆనందరావు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ కీలక నేతకు స్మృత్యంజలి

గుర్నూలే నారాయణ నేతృత్వంలో నివాళులు



**ఆసిఫాబాద్ జూన్ 5 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని లంజాన్వీరా గ్రామంలో మాజీ జడ్పీటీసీ, మాజీ మాలి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కీ.శే. గుర్నూలే శ్యాంరావ్ 9వ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన స్మృతి స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వాంకిడి మండల జడ్పీటీసీగా 10 సంవత్సరాలు ప్రజలకు సేవ చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మొదటి స్థానంలో ఉంచి పార్టీలో కీలక నేతగా ఎదిగారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలు మండల ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నూలే నారాయణ, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు బీఎల్‌ఏలకు ప్రత్యేక శిక్షణ ఒడ్డేపల్లి గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభం



నార్నూర్, గాదిగూడ బీఎల్ఏ లు తప్పనిసరి: డీసీసీ

**ఆసిఫాబాద్ జూన్ 5 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏ లు) ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని ఒడ్డేపల్లి గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఓటరు జాబితాల నిర్వహణ, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై బీఎల్ఏ లకు అవగాహన కల్పించనున్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలు బిఎల్ఏ సమయానికి హాజరై శిక్షణను విజయవంతం చేయాలని డీసీసీ కార్యాలయం కోరింది. ముఖ్యంగా నార్నూర్, గాదిగూడ మండలాల బి ఎల్ఏలు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఏ ల పాత్ర కీలకం కావడంతో ఈ శిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 5 ,( ప్రజా జ్యోతి ).** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తి శ్రీవాణి అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తి శ్రీవాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, మొక్కలు నాటి, పచ్చదనం పెంపొందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల అందరం పర్యావరణ పరిరక్షణలో కృషి చేసినవారమౌతామని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, కోర్టు బార్ అసోసియేషన్ ప్రతినిధులు శుభకరన్, అధికారులు చంద్రమోహన్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్‌లో 26మంది రాష్ట్ర ప్రథమ స్థానంలో మస్కాపూర్ హైస్కూల్ విద్యార్థులు




ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ వెల్లడి



**ఖానాపూర్ జూన్ 5 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 26 మంది విద్యార్థులు పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మాస్కాపూర్ జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్ష ఫలితాల్లో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మాస్కాపూర్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారని ప్రధానోపాధ్యాయులు దాడి శ్రీనివాస్ తెలిపారు. 2026 సంవత్సరానికి గాను విడుదలైన తుది ఎంపిక జాబితాలో పాఠశాల నుంచి 26 మంది విద్యార్థులు ఎంపికై తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం విశేషం. ఈ విజయంతో పాటు పాఠశాల మరో అరుదైన ఘనతను కూడా సొంతం చేసుకుంది. 2018 నుండి 2026 వరకు గత 8 సంవత్సరాల్లో మొత్తం 145 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక కావడం పాఠశాల విద్యా ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతూ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పాఠశాల ప్రత్యేకతగా మారింది. ఈ ఘన విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గైడ్ టీచర్ జడి శ్రీనివాస్ నాయకత్వం, ఉపాధ్యాయుల సమిష్టి కృషి, తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల నిరంతర శ్రమ ప్రధాన కారణాలుగా నిలిచాయి. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందించి అత్యున్నత ఫలితాలు సాధించవచ్చని మాస్కాపూర్ పాఠశాల మరోసారి నిరూపించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జడి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి విజయాలు సాధించి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మాస్కాపూర్ సాధించిన ఈ విజయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మస్కాపూర్ సర్పంచ్ దొరికిన లక్ష్మీ దయానంద్ పంచాయతీ పాలకవర్గం మస్కాపూర్ విడిసిలు విద్యార్థులను అభినందించారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**పర్యావరణ పరిరక్షణకు సర్పంచ్ ఆనందరావు పిలుపు**

**ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో అటవీ శాఖతో కలిసి మొక్కలు నాటింపు**



**కేరమేరి జూన్ 5 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో కెరమెరి ఘాట్‌లో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులతో కలిసి సర్పంచ్ ఆనందరావు మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యతకు చెట్లే ప్రాణాధారమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ మాజోరిద్దిన్, డీఎఫ్ఆర్ఓ జమీర్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్న అందరికి న్యాయం చేయాలి

**ఉద్యమ ఐక్య కార్య చరణ కమిటీ**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 5 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో నిర్వహించిన తెలంగాణ ఉద్య మకారుల ఐక్య కారచరణ స మితి సమావేశంలో కఠిన మై న నిబంధనలు కాకుండా రాజ కీయాలకు అతీతంగా తెలం గాణ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తులు, సంఘాలు సబ్బండ వర్గాలకు తో పాటు అన్ని వర్గాలకు సమూచిత న్యాయం జరగాలని అమరులైన కుటుం బాలకు, అరెస్ట్, బైండవర్ కా బడిన అలాగే నిజాయితీ తో పోరాటాలు చేసిన ప్రతి ఒక్క రికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం పె న్షన్ మంజూరు చెయ్యాలని కోరగా త్వరలో కె.కె కమిటీ కి ఆదిలాబాద్ జిల్లా కూ విచేస్తు న్న సందర్భంగా ఉద్యమ కా రులు తమ తమ కార్యక్రమల ఫోటోలు పేపర్ ఆధారాలతో ఐక్య కార్య చరణ కమిటీ కి అందజేసి సలహా సూచనలు అందిచలని ఈ నెల 21 తేదీ జరిగే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్య మ కారుల సదస్సు విజయ వంతం చెయ్యాలని త్వరలో భవిశ్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం అని, ఏ పిలుపు ఇచ్చినా వెంటనే హాజరు కాగారని తెలంగాణ ఉద్యమంలో నిజా యితీ గా నిక్కసిగా పోరాటాలు చేసి ప్రతి ఒక్కరికి న్యాయం చెయ్యడమే ఐక్య కార్య చరణ ఉద్దేశ్యమని, లేని పక్షంలో అవసరమైతే మరో పోరా టానికీ సిద్ధముగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో క షవేణి నారాయణ, ఎండి రఫి క్, రామోజీ వీర చారి, నిమ్మల నరేందర్, బాల శంకర్ కృష్ణ, ఉరే గణేష్, ఆంజనేయులు, సామ ల ప్రశాంత్, పద్మ, సరళ, సురేందర్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మీ బాయి, ప్రేమకాల, సుభాష్ గౌడ్, నర్మదా, ప్రసాద్, పసు పులరాజు, తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీకి ప్రశంస పత్రం



**బోథ్,జూన్ 5 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జెడ్పీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీకి ప్రశంస పత్రంను అందజేశారు. సొసైటీ ఆధ్వర్యంలో ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, బోథ్ ప్రాంత పర్యాటక ప్రగతికి విశేష కృషి చేసినందుకు జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా ఎస్పీ ల చేతుల మీదుగా సొసైటీ సభ్యులు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ మాట్లాడుతూ బోథ్ ప్రాంతంలో నెలకొన్న జీవ వైవిధ్యత, సహజ సిద్ధంగా ఏర్పడిన జలపాతాలను ప్రపంచం ముందు నిలిపి ఈ ప్రాంతంలో ఎకో టూరిజంను పెంపొందేలా తమ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ పురస్కా రం తమపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో బోథ్ ప్రాంతంలోని ప్రకృతి సంపదను కాపాడటంతో పాటు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యావరణ అవగాహన కార్యక్రమాలు, యువతలో ప్రకృతి పట్ల చైతన్యం కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ప్రకృతి పరిరక్షణ కోసం ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రమణ గౌడ్ గౌడిసెల,వెండి పృథ్వీ, అబ్దుల్ రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సర్పంచ్ ఎంపీడీవో



**నేరడిగొండ, జూన్ 05 (ప్రజాజ్యోతి):**మండలంలోని తేజపూర్ గ్రామంలో నిర్మాణ పనులు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సర్పంచ్ సింగిరి వసుంధర నవీన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రమేష్‌తో కలిసి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. లబ్ధిదారుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇండ్ల ప్రారంభోత్సవం అనంతరం గ్రామ సర్పంచ్ వసుంధర నవీన్ తేజపూర్ గ్రామంలోని పలు పెండింగ్ సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా, తమ గ్రామంలో అర్హులైన పేదలు ఇంకా చాలా మంది ఉన్నారని, కాబట్టి రాబోయే విడతల్లో తేజపూర్ గ్రామానికి మరిన్ని అదనపు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ ఎంపీడీవోకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎంపీడీవో సానుకూలంగా స్పందించారు.

## బొద్దిగూడ గ్రామపంచాయతీకి ప్రశంస పత్రం



**అదిలాబాద్ టౌన్,జూన్ 6 (ప్రజా జ్యోతి )**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అటవీశాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జడ్పీహాల్లో నిర్వహించిన కార్యక్రమంలో గాదిగూడ మండలం బొద్దిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్చాకి రేణుక బాయి– హన్మశీత్ రావు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. బొద్ది గూడ గ్రామపంచాయతీకి పర్యావరణ అభివృద్ధి,పరిరక్షణ కు కృషి చేసినందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా అటవీ అధికారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సర్పంచ్ రేణుక భాయి –హనుమంత్ రావ్ మాట్లాడుతూ మా గ్రామపం చాయతీ ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నా రు. గ్రామ పంచాయతీకి అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో ముమ్మ రంగా జొన్నల కొనుగోళ్లు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 5 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ప్రస్తుత యాసంగి 2025–26 సీజన్‌కు సంబం ధించి జొన్నల కొనుగోలు ప్రక్రి య అత్యంత విజయవంతం గా, ముమ్మరంగా కొనసాగు తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ నివేది కల ప్రకారం ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా సుమారు 1,12,00 0 ఎకరాల్లో 16.00 లక్షల క్విం టాళ్ల జొన్న పంట సాగు అ యిందని వివరించారు. ఇం దులో రైతు సోదరుల స్వీయ వినియోగ అవసరాలను మి నహాయించగా, సుమారు 7.0 0 లక్షల క్వింటాళ్ల మేర జొన్న లు మార్కెట్లోకి వచ్చి కొనుగో లు జరిగే అవకాశం ఉందని అంచనా వేసినట్లు పేర్కొన్నా రు. రైతుల సంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకుని ప్రభుత్వం ప్ర స్తుత యాసంగి సీజన్‌కు జిల్లా కు అవసరమైనంత మేర కొ నుగోలు కోటాను కేటాయిం చిందని స్పష్టం చేశారు. అంచ నా వేసిన మొత్తం 7.00 లక్షల క్వింటాళ్ల వరకు జొన్నలను పూర్తిగా సేకరించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గ త యాసంగి 2024–25 సీజ న్‌లో జిల్లాలో కేవలం 13 కొ నుగోలు కేంద్రాల ద్వారా రైతు ల నుండి 56,000 మెట్రిక్ ట న్నుల జొన్నలను మాత్రమే సే కరించడం జరిగిందని, ఈసారి రైతులకు మరింత సౌకర్యవం తంగా ఉండేందుకు కేంద్రాల సంఖ్యను పెంచడం జరిగింద ని తెలిపారు. ఈ యాసంగి సీ జన్ లో జిల్లా వ్యాప్తంగా ఏ ర్పాటు చేసిన 26 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 19,889 మంది రైతుల నుండి సుమారు 5.87 లక్షల క్వింటా ళ్ల జొన్నలను విజయవంతం గా కొనుగోలు చేయడం జరి గిందని వెల్లడించారు. ప్రస్తు తం కొనుగోలు ప్రక్రియ ముగిం పు దశకు చేరుకుందని, మరో సుమారు రెండు మూడు రోజు ల్లో జిల్లాలో పూర్తి స్థాయిలో కొనుగోలు కార్యక్రమం విజయ వంతంగా పూర్తి కానుందని ఆ యన ధీమా వ్యక్తం చేశారు. కావున, రైతులెవరూ ఆందోళ న చెందవద్దని, కొనుగోలు కేం ద్రాల్లోని అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తూ, ఎటు వంటి అంతరాయం లేకుండా తమ జొన్న పంటను విక్రయిం చి ఈ కొనుగోలు కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని జిల్లా విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చొరవతో జిల్లా కలెక్టర్,



డిఎఫ్ఓ సమక్షంలో అల్లంపల్లి అభివృద్ధికి కృషి చేస్తామని అధికారుల హామీ

గంగాపూర్ బ్రిడ్జి, పెంబి మండలంలో 3 ఐరన్ బ్రిడ్జి పనులకు స్వీకారం

మాట నిలుపుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే



**ఖానాపూర్ జూన్ 5 (ప్రజాజ్యోతి)** నియోజకవర్గంలోని గిరిజన ఆదివాసుల పలు సమస్యలు పరిష్కరిస్తామని గురువారం మోటార్ సైకిల్ పై పర్యటించిన ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ కడం మండలం అల్లం పల్లి ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం శుక్రవారం జిల్లా కలెక్టర్ సంబంధిత అటవీ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పనులు పూర్తి చేస్తామని హామీ ఇప్పించి మాట నిలుపు కున్నారు అటవీ శాఖ ద్వారా ఇబ్బందుకు ఎదుర్కుంటున్న గ్రామస్తులను ఎమ్మెల్యే శుక్రవారంనిర్మల్ జిల్లా కలెక్టర్ బవేష్ మిశ్రా కార్యాలయానికి సమీక్ష సమావేశానికి తీసుకొచ్చారు. నిర్మల్ జిల్లా కలెక్టర్,జిల్లా డిఎఫ్ఓ అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి పూర్తి స్టార్ నివేదికతో కలెక్టర్ కి ప్రజల సమస్యను వివరించిన ఎమ్మెల్యే ముందుగా గ్రామస్తులు వారి ఇబ్బందులను అధికారుల కు తెలియజేశారు,తరువాత క్లుప్తంగా అధికారులకు వెడ్మ బొజ్జు పటేల్ కలెక్టర్ కి సమస్య వివరించారు.ప్రధానమైన అలంపల్లి రోడ్డు,ఇందిరమ్మ ఇండ్లు,విద్యుత్ సదుపాయం,పాఠశాల, ఇంటర్నల్ రోడ్స్, డ్రైనేజీ ల నిర్మాణానికి అటవీ శాఖ ద్వారా ఎదుర్కుంటున్న ఇబ్బందులకు పరిష్కారం శాశ్వత కల్పిస్తాం అని అధికారులు వెల్లడించారు రోడ్డు ప్రక్రియ ప్రారంభిస్తాం అని 10 నెలల్లో పనులు ప్రారంభించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం అని ఎమ్మెల్యే కలెక్టర్ జిల్లా అటవీ అధికారి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కడెం మండలంగంగాపూర్ లో 5 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు,పెంబి 3 ఐరన్ బ్రిడ్జి ల నిర్మాణానికి అనుమతులు,గుమ్మెన్ ఇంగ్లాపూర్ లో మొబైల్ టవర్ ఏర్పాటు, డీజీపీఎస్ సర్వే చేసి 20 సంవత్సరాలుగా పోడు (దున్నిన)వ్యవసాయం చేస్తున్న వారికి ఇబ్బంది లేకుండా చూస్తాంఅన్నారు .ఎమ్మెల్యే నిధులతో నవాబ్ పేట్ నుండి గంగాపూర్ వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు చేయుటకు హామీ, నోటిఫైడ్ గ్రామాల్లో 3 ఫేస్ విద్యుత్ సరఫరాకు అనుమతి కొరకు త్వరలోనే మండలాల్లో ఎమ్మెల్యే కలెక్టర్ తో కలిసి పర్యటిస్తాం అని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఆర్ అధికారులు,విద్యుత్ అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారు లకు అన్యాయం చేయొద్దు



బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్య క్షులు అలాల్ అజయ్

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 5 (ప్రజా జ్యోతి)**గత బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారు లను కాంగ్రెస్ ప్రభుత్వం అన ర్హులుగా ప్రకటించి తొలగించే ప్రయత్నం చేయడం అన్యా యమని బీఆర్ఎస్ పార్టీ పట్ట ణ అధ్యక్షులు అలాల్ అజయ్ మండిపడ్డారు.శుక్రవారం న్యూ హౌసింగ్ బోర్డు ప్రాంతానికి చెందిన బాధిత లబ్ధిదారులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ జగదీష్ ను కలిసి వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా అలాల్ అజయ్ మాట్లాడు తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో, కలెక్టర్ పర్యవేక్ష ణలో ప్రజల సమక్షంలో పార దర్శకంగా లక్కీ డ్రా నిర్వహిం చి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసిందని గుర్తు చేశా రు.అప్పుడు అర్హులుగా గు ర్తించి ఎంపిక చేసిన లబ్ధిదా రులను ఇప్పుడు మళ్లీ సర్వే లు నిర్వహించి తొలగించడం అప్రజాస్వామిక చర్య అని ఆయన విమర్శించారు. గతం లో అర్హులుగా గుర్తించిన పేద కుటుంబాలు ఒక్కసారిగా ధన వంతులుగా ఎలా మారాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫల మవడంతో పాటు, డబుల్ బె డ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో కూ డా లబ్ధిదారులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. డ బుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, ప్రస్తుతం ఎంపికైన వారితో పాటు గతం లో అర్హత సాధించిన వారికి కూడా రెండో విడతలో ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు.ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి డబు ల్ బెడ్‌రూమ్ ఇల్లు అందే వర కు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందిం చకపోతే లబ్ధిదారులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎ దుట భారీ స్థాయిలో ధర్నా, ని రసన కార్యక్రమాలు చేప డ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో

## గిరిజన సంక్షేమశాఖ లో పరి పాలన బలోపేతం కోసం కీలక నిర్ణయం



**ఆదిలాబాద్ బ్యూరో,జూన్ 5 (ప్రజా జ్యోతి)**తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖలో పరిపాలనా బలోపేతం దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. హను మకొండ జిల్లా గిరిజన అభివృ ద్ధి అధికారిణి ఆర్. ప్రేమకళ ను డిప్యూటీ డైరెక్టర్ హోదా లో పదోన్నతి కల్పించినందున గిరిజన సంక్షేమ శాఖలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారుల పదోన్నతి ప్యానెల్ ను ఆ మో దించింది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లోని డిప్యూటీ డైరెక్టర్ పో స్టుకు ఆమెను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన సంక్షేమ కార్య క్రమాల అమలు, గిరిజన అభివృద్ధి ప్రణాళికల పర్యవేక్షణ, సంక్షేమ పథకాల సమర్థ నిర్వ హణలో ఆమె సేవలు మరిం త ప్రభావవంతంగా ఉంటాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిని మంద మకరందంను మర్యాదపూర్వకంగా కలిసి పు ష్పగుచ్ఛం అందించి శుభాకాం క్షలు తెలిపారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించిన విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 5 ,( ప్రజాజ్యోతి ).**'హాలెల్ మ్యూజిక్ స్కూల్' గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన శు భసందర్భంగా జిల్లాకు చెందిన విద్యార్థిని దేవోల్ల జోయ్ అభిగేల్ ను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లోఅభిందించారు. మే 29న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి విప్లరి ఆడిటోరియంలో "గిన్నిస్ అచీవర్స్ మీట్" అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ అంతర్జాతీయ రికార్డుకు సంబంధించిన ప్రధాన కార్యక్రమం ఫిబ్రవరి 02 న హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా 22 దేశాల నుండి దాదాపు రెండువేల మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొని, ఒక గంట పాటు కీబోర్డ్ ఆగకుండా వాయించి సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 777 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. వారిలో జిల్లాకి చెందిన దేవోల్ల జోయ్ అభిగేల్ ఉన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించి జిల్లా పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత





ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 5, (ప్రజా జ్యోతి)**జిల్లాలో పర్యావరణ పరిరక్ష ణ, అడవులు, జల వనరుల సంరక్షణే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యా చ రణతో ముందుకు వెళ్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవా వేడు కలను శు క్రవారం జడ్పీ సమా వేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అట వీ అధికారి ప్రశాంత్ బాజీరా వు పాటిల్ లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యో తి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారు లు గీతాలాపన, స్థానిక కళా కారుల స్వాగత నృత్యం ప్రద ర్శ నలు ఆహ్వానితులను ఎం తగానో అలరించాయి. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పర్యావరణాన్ని కాపా డటం అనేది కేవలం అటవీ శాఖ బాధ్యత మాత్రమే కాద ని, ప్రతి ప్రభుత్వ శాఖతో పా టు జిల్లాలోని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వాములు కా వాలని అన్నారు. గతంలో ప్ర తి ఇంటికి పంపిణీ చేసిన ఆ రు మొక్కలను ఇంటి యజ మానులు తమ కుటుంబ స భ్యుల్లా బాధ్యతగా సంరక్షిం చుకోవాలని సూచించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో నాటిన మొక్కలు పెరిగేలా వి ధిగా సర్పంచులు, కౌన్సిలర్లు, స్థానిక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. ప్రతి దుకాణదారుడు తమ షాపుల ముందు మొ క్కలను పెంచాలని, పిల్లల్లో చి న్నతనం నుంచే పర్యావరణ స్పృహ పెంపొందించేలా తల్లి దండ్రులు చొరవ చూపాలని కోరారు. అడవుల సంరక్షణతో పాటు స్థానిక గిరిజనులు, ప్ర జల ఉపాధి మెరుగు పరచడ మే తమ ప్రాధాన్యతని తెలి పారు. అటవీ సంరక్షణ సమి తి ద్వారా లాక్ కల్టివేషన్ ను ప్రోత్సహిస్తూ అటవీ ఉత్పత్తు ల ద్వారా స్థానికులకు పెద్దపీ ట వేస్తున్నట్లు పేర్కొన్నారు. అ లాగే జిల్లాలోని చిత్తడి నేలల ను గుర్తించి, నోటిపై చేయడం ద్వారా పర్యాటక రంగాన్ని అ భివృద్ధి చేసి, స్థానిక యువత కు మరిన్ని ఉపాధి అవకాశా లు కల్పించేందుకు యోచిస్తు న్నట్లు వెల్లడించారు. మన నీ టి నిల్వలకు ప్రధాన ఆధారమై న చెరువులు కబ్జాల బారిన పడకుండా స్థానిక నాయకులు, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో పంట కోత అనంతరం మిగిలి న వ్యర్థాలను పొలాల్లో కాల్చ డం పై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. వ్యర్థాలను దహనం చేయడం వల్లగాలి పూర్తిగా కాలుష్యమవడమే కాకుండా, భూమిలోని మిత్రపురుగులు చనిపోయి భూసారం తీవ్రంగా దెబ్బతింటుందని, పక్క రైతు ల పంటలకు కూడా ప్రమాద కరంగా మారుతుందని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లం ఘించి పంట వ్యర్థాలను తగు లబెడితే జరిమానా విధిస్తామ ని హెచ్చరించారు. రైతులు ఈ వ్యర్థాలను కాల్చడానికి ప్రత్యా మ్నాయంగా ఆధునిక యం త్రాల ద్వారా భూమిలోనే కలి య దున్ను కోవాలని లేదా ప శువులకు మేతగా వినియోగిం చుకోవాలని ఆయన సూచిం చారు. భూగర్భ జలాలు, పు నరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై జిల్లా ప్రజలు దృష్టి పెట్టాలని కోరారు. రాబో యే కాలంలో బోర్లు ఎండిపో కుండా ఉండాలంటే ఇళ్ల వద్ద, బోర్ల వద్ద తప్పనిసరిగా ఇంకు డు గుంతలు ఏర్పాటు చేసు కోవాలని, ఇందుకు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేస్తామని తెలి పా రు. అలాగే, కరెంటు బిల్లుల భారం తగ్గించుకుంటూ శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిం చేందుకు కేంద్ర ప్రభుత్వ సబ్సి డీ పథకాలైన పిఎం సూర్య ఘర్ యోజన, కుసుమ్ యో జనలను సద్వినియోగం చేసు కొని ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్స్, రూఫ్ టాప్ సిస్ట మ్స్ అమర్చుకోవాలని పిలు పునిచ్చారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం రూపొందిం చిన ప్రత్యేక పోస్టర్లను ఈ సం దర్భంగా విడుదల చేసిన కలె క్టర్ జిల్లాలోని జీవ వైవిధ్య ప్రాంతాల ప్రాముఖ్యతను వి ద్యార్థులు, ప్రజలు క్షేత్రస్థాయి లో తెలుసుకునేలా 'వన దర్శ నం' లాంటి అవగాహన కార్య క్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించా రు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దుకాణదారుడు తమ షాపుల ముందు మొక్కలను పెంచాలని, పిల్లల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్పృహ పెంపొం దించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. అడవుల సంరక్షణతో పాటు స్థానిక గిరి జనులు, ప్రజల ఉపాధి మెరు గుపరచడమే తమ ప్రాధాన్య తని తెలిపారు. ఇంట్లో, మా ర్కెట్, ఇతర పనుల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా పర్యవరణ కాలుష్యం జరుగు తున్న తీరును, నియంత్రణకు చేపట్టాల్సిన అంశాలను వివ రించారు.అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజే తలకు, పర్యావరణ పరిరక్ష ణకు కృషి చేస్తున్న సర్పంచ్ లకు, అధికారులకు, ప్రముఖు లకు ప్రశంస పత్రాలను కలెక్ట ర్, ఎస్పీ, అటవీ అధికారి, అ తిథులు అందజేశారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన పో టో ఎక్సిబిషన్ ను, కాలుష్య నియంత్రణ మండలి స్టాల్ ల ను కలెక్టర్, ఎస్పీ కలిసి సంద ర్శించారు. అంతకుముందు అటవీశాఖ యొక్క పర్యావర ణ పరిరక్షణకు సంబంధించిన పోస్టర్ ను, తెలుగు ప్రభ బుక్ లెట్ ను ఇతర అతిథులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాదు మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జడ్పీ సీఈఓ ర వి, డిఆర్డీఓ రవీందర్, డి పి ఆర్ ఓ ఇ.విష్ణువర్ధన్, ఎస్సీ కా ర్పొరేషన్ ఈడి మనోహర్, డి వైఎస్ఓ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ అధికారి రామరావు, ఎఫ్డిఓ అరవింద్, ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు. విద్యార్థు లు, అటవీ, పోలీస్ శాఖ అధి కారులు, సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

## శాంతినగర్ లో హనుమాన్ ఆలయం 9వ వార్షికోత్సవం





**అదిలాబాద్ టౌన్,జూన్ 6 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ గంధేవార్ తోటలో దక్షిణ ముఖ హను మాన్ ఆలయ ం తొమ్మిదవ వార్షికోత్సవన్ని కాలనీవాసులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం పంతులు హనుమాన్ ఆలయంలో ధూప ద్విప నైవేద్యాలతో ఆంజనేయ స్వామిని పూజించారు. భక్తులు ఆంజనేయస్వామి ఆశీర్వాదాలు తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మరియు వార్షికోత్సవం సందర్భంగా లత– అమరేందర్ కాలనీవాసులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరికి శాంతినగర్ ఆలయ కమిటీ వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ , సతీష్, కృష్ణ, సంతోష్, మహేష్, పవన్, మురళి పాల్గొన్నారు.

## బదిలీలు సాధారణమే.. సేవలే శాశ్వతం: డిప్యూటీ సీఈవో దుర్గం శంకర్




**దిలావర్ పూర్ , జూన్ 5,( ప్రజాజ్యోతి ).** ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమైనవే అయినప్పటికీ, ఉద్యోగులు ప్రజలకు అందించిన సేవలే చిరస్మరణీయంగా నిలిచిపోతాయని డిప్యూటీ సీఈవో దుర్గం శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం దిలావర్పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్లనున్న ఉద్యోగులు, నూతనంగా విధుల్లో చేరిన ఉద్యోగులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉంటే ఎక్కడ పనిచేసినా మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఉద్యోగులు బదిలీ అయినా, వారు చేసిన మంచి పనులు, ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతా యని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో అరుణ మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్యాలయ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. బదిలీపై వెళ్లనున్న ఉద్యోగులు మండల అభివృద్ధికి విశేష కృషి చేశారని, వారి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. అనంతరం మాట్లాడిన ఎంపీవో గోవర్ధన్, బదిలీపై వెళ్లనున్న ఉద్యోగులు తమ బాధ్యతలను అత్యంత చక్కగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారని ప్రశంసించారు. వారి సేవలను గుర్తిస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లనున్న ఉద్యోగులు మాట్లాడుతూ, దిలావర్పూర్ మండలాన్ని వీడి వెళ్లడం బాధాకరంగా ఉన్నప్పటికీ, ఇక్కడ పనిచేసిన అనుభవం తమకు ఎంతో విలువైనదిగా నిలిచిందన్నారు. విధి నిర్వహణలో తమకు సహకరించిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతల?

# పుప్పాలగూడలో హైడ్రా భారీ ఆపరేషన్

**200 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్**

**రూ. 30 వేల కోట్ల విలవైన భూమిని కాపాడిన హైడ్రాహైకోర్టు తీర్పు మేరకు హైడ్రా రక్షణ చర్యలు**

**250 కోట్ల సంవత్సరాల చరిత్రను కాపాడిన హైడ్రాప్రపంచ పర్యావరణ దినోత్సవానికి హైడ్రా నీరాజనం**



**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ప్రకృతిని పరిరక్షిస్తూ చారిత్ర రాళ్ల గుట్టలతో పాటు.. అతి పురాతన రాతి గుహలు, వాటి మధ్యన ఉన్న చెట్టూ.., చేమను హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ - ఖాజాగూడ సరిహద్దుల్లో శుక్రవారం 198 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 250 కోట్ల సంవత్సరాల చారిత్రక రాళ్ల గుట్టలు కూడా ఉన్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎం డీ ఏకు కేటాయించిన 200ల ఎకరాలు కూడా ఉన్నాయి. చారిత్రక గుట్టలను కాపాడాలని కోరుతూ దశాబ్దాలుగా సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు పోరాడుతున్నారు. హైకోర్టును కూడా వీరు ఆశ్రయించారు. ఈ మేరకు రాతి గుట్టలతో పాటు.. ప్రభుత్వ భూమిని కాపాడాలని 2019లో మున్సిపల్, రెవెన్యూ శాఖలకు హైకోర్టు ఆదేశించింది. హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడం జాప్యం కావడంతో కబ్జాలకు ఆస్కారం ఇచ్చినట్టయ్యింది. ఇదే విషయాన్ని సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో గతంలోనే పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకుని శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ భూమి విలువ రూ. 30వేల కోట్లు వరకూ ఉంటుందని అంచనా.× రెవెన్యూ రికారక్డుల మేరకు..సర్వే నంబరు 452/1 లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అలాగే 454/1 సర్వే నంబరులో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మొత్తం 293.05 ఎకరాలు కాగా.. ఇందులో 263.05 ఎకరాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎండీఏకు కేటాయించింది. రెండు గ్రామాల మధ్య ఓవర్‌ల్యాప్ ఇష్యూలతో 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. దీంతో హెచ్ ఎం డీఏకు 200ల ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఇవే చారిత్రక గుట్టల ప్రాంతంలో వివిధ దేవాలయాలకు 5 ఎకరాలు కేటాయించగా.. దర్గాకు 5 ఎకరాలు అప్పజెప్పినట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఇలా ఎవరికి కేటాయించిన భూములు పోగా.. 200 ఎకరాల హెచ్ ఎం డీ ఏ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు కోరిన విధంగా అక్కడ చారిత్రక బండ రాళ్లను కూడా హైడ్రా కాపాడినట్టయ్యింది. మంచి వ్యూ పాయింట్‌తో ..ఎంతో ఎత్తుగా.. సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, 250 కోట్ల సంవత్సరాల చరిత్ర గల కొండలను కాపాడి ప్రకృతిని పరిరక్షించారంటూ రాక్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాను కొనియాడారు. రాళ్ల గుట్టలతో పాటు పలు ఆలయాలున్న చారిత్రక స్థలంలో అసాంఘిక కార్యక్ర మాలు జరగకుండా కాపాడిన హైడ్రా కు ప్రజలతో పాటు భక్తులు, పర్యావరణ ప్రేమికులు అభినందనలు తెలిపారు. దశాబ్దాల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవను అభినందించారు. ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒక పక్క ఎత్తైన కొండ.. దిగువ భాగంలో ఉన్న భగీరథమ్మ చెరువు సిద్ధమైతే.. ప్రముఖ పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతుందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్




**సిద్దిపేట :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అర్బన్ ఆక్సిజన్ పార్క్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ కె.హైమావతి,సిపి రష్మీ పెరుమాళ్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఎఫ్ఓ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ధరిపల్లి చంద్రం,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.... .పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్టు విలువ తెలుసా అనే పోస్టర్ ఆవిష్కరించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం లాంచనంగా ప్రారంభించాం. ప్రపంచమే కుగ్రామంగా మారుతున్న వేళ పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటాలిమొక్కలు నాటడం కార్యక్రమంగా కాదు మన జీవితంలో భాగస్వామ్యం కావాలి.హుస్నాబాద్ నియోజకవర్గం లో 280 మహిళా సంఘాలకు 13 రకాల వస్తువులు గవర్నర్ గారి చేత మీద స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.500 హోటల్స్ కి గ్లాస్ లు పంపిణీ చేశాం హుస్నాబాద్ మున్సిపాలిటీ,సూర్యాపేట తో కలిసి అవార్డు తీసుకుంటుందిదిల్లీలో కాలుష్యంతో నివసించే పరిస్థితి లేదు.తెలంగాణ లో అలాంటి పరిస్తితి రాకుండా ముఖ్యమంత్రి ఈవి పాలసీ తీసుకొచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సున్నా టాక్స్ అమలు చేస్తున్నాం.మొక్కలు నాటడానికి అన్ని గ్రామాల్లో ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాంప్రజలందరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్, జిల్లా అటవీ శాఖ అధికారి సంధ్యారాణి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, స్థానిక సర్పంచ్ బాలరాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి రవీందర్, జిల్లా అధికారులు, సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్**



**లక్ష్మణ చాంద, జూన్ 5 (ప్రజా జ్యోతి)**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఈటెల శ్రీనివాస్ కవిత దంపతులు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని అమ్మ వారి ఆలయం పరిసరాలలో మొక్కలు నాటారు. పర్యావరణ సంరక్షణ ధ్యేయంగా మొక్కలు నాటి తమ వివాహ దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని వారు అన్నారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజు, పెళ్లి రోజుల నాడు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు తోడ్పాడాలి అని కోరారు. మొక్కలు జీవ కోటి మనుగడ కు అత్యంత ముఖ్యం అని అన్నారు. మొక్కల పెంపకం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యులు కావాలని అన్నారు. పరిసర ప్రాంతాల్లో హరితహారం పెంచడం చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, సౌర విద్యుత్ వినియోగం వంటి కార్యక్రమాలు పర్యావరణ సమతుల్యతకు తోడ్పడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓస కవిత రాజు పంచాయతీ కార్యదర్శి, సుధాకర్, ఏ పి ఏం ప్రమీల, ఐకేపీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు,ఈటెల శ్రీనివాస్ అభిమానులు, యువత పాల్గొన్నారు.

## చామనపల్లి గ్రామ వాసికి అగ్ని వీర్ లో ఉద్యోగం

**లక్ష్మణ చాంద, జూన్ 5 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని చామనపల్లి గ్రామానికి చెందిన గాండ్ల మధుకర్ అగ్ని వీర్ విభాగంలోఉద్యోగం సాధించిన సందర్భంగా శుక్రవారం రోజున చామనపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగాసాగర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 65అభివృద్ధి అంటే రోడ్లు బిల్డింగ్‌లు మాత్రమే కాదు, ప్రజలకు ఉపాధి కల్పించడమే నిజమైన అభివృద్ధి:

**మాజీ మంత్రి హరీశ్ రావు**

**సిద్దిపేట :** సిద్దిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్వితీయ ఎంటర్‌ప్రైజెస్ దుస్తుల తయారీ పరిశ్రమను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేవలం నాలుగు రోడ్లు,బిల్డింగ్‌లు, కాలేజీలు, గుళ్లు కట్టడం లేదా కొమటిచెరువు గట్టును అభివృద్ధి చేయడం మాత్రమే నిజమైన అభివృద్ధి కాదని, ప్రజలకు ఉపాధి కల్పించి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేయడమే అసలైన అభివృద్ధి అని స్పష్టం చేశారు. ఒక ప్రజాప్రతినిధిగా సిద్దిపేట మహిళలకు, గృహిణులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలనే తన కల టెక్ లైన్ మరియు అద్వితీయ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిజమవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల యూనిఫామ్స్ ఆర్డర్లతో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ, ఒక మహిళగా అద్భుతంగా రాణిస్తున్న టెక్ లైన్ అధినేత్రి భువనేశ్వరి కృషిని హరీశ్ రావు అభినందించారు.